ఉద్యోగం పేరిట నయా మోసం..

రూ.4,80 లక్షల నగదు రికవరీ చేసిన పోలీసులు

06

www.aksharadarbar.com

శనివారం 13, ఏప్రిల్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :63 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 05

పోలీస్ టు పొలిటికల్

- పట్టుదలతో అందివస్తున్న విజయాలు
- పుట్టిన స్థలం పొరుగు జిల్లా అయినా వరంగల్ తో పెనవేసుకున్న బంధం
- ప్రజలకు సేవ చేయాలనేదే ఆయన తపన

– ముద్దసజెలో..

పట్టుదలతో ఆయన సక్సెస్ సాధిస్తున్నారు. పుట్టిన స్థలం పొరుగు జిల్లా అయినా వరంగల్ తో ఆయన బంధం పెనవేసుకున్నారు. ఇక్కడే చదివారు. వరంగల్ అల్లుడు అయ్యారు. తొలుత మంచి క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. తర్వాత ప్రజలకు సేవ చేసే దిశగా అడుగులు వేశారు. సబ్ ఇన్ స్పెక్టర్ గా పోలీస్ శాఖలో అడుగు పెట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తన కెరీర్ ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సబ్ ఇన్ స్పెక్టర్, ఇన్ స్పెక్టర్, డీఎస్పీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ఇలా పలు స్థాయిల్లో ప్రజలకు తన సేవలను అందించారు. ఆ తర్వాత ఐపీఎస్ సాధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ)గా పనిచేస్తూ గత ఏడాది ఉద్యోగ విరమణ పొందారు. పోలీసు శాఖలో ఏ స్థాయిలో పనిచేసినా శాంతి భద్రతలు నిర్వహణలో తనదైన ముద్ర వేశారు. సక్సెస్ ఆఫీసర్ గా ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకున్న ఆయన ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి విజయబావుటా ఎగురవేశారు. బీఆర్ఎస్ కు కంచుకోటగా మారిన వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను నాలుగోసారి రెపరెపలాడించారు. ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతున్నారు. ఆయనే వర్ధన్నపేట ఎమ్మెల్యే కార్పన్ (కేఆర్) నాగరాజు. అర్బన్, సెమీ అర్బన్ తో కూడిన వర్ధన్నపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి టార్గెట్ గా పెట్టుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- మొదట క్రీడాకారుడిగా గుర్తింపు
- ప్రజలకు సేవ చేయాలనే తపన
- తొలుత ఎస్సైగా పోలీసు శాఖలో అడుగు
- శాంతి భద్రతల నిర్వహణలో సమర్థుడైన అధికారిగా ప్రశంసలు
- ఐపీఎస్ సాధించి పోలీస్ కమిషనర్ గా రిటైర్డ్
- రాజకీయ రంగ ప్రవేశం.. కాంగ్రెస్ లో చేరిక
- డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంతో తనదైన ముద్ర
- నియోజకవర్గంలో విద్యపై స్పెషల్ ఫోకస్
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ

కడియంకు నైతిక విలువల్లేవు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

02

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు..

- ధాన్యం కొనుగోళ్లపై జనగామ అదనపు కలెక్టర్ సమీక్ష
- సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలని ఆదేశాలు

05

నగరంలో దోపిడీ

06

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కడియంకు నైతిక విలువలు లేవు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న మంద క్రిష్ణ మాదిగ

అక్షర దర్బార్, హనుమకొండ : రాజకీయంగా ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి నైతిక విలువలు విస్మరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను ఓడించాలని వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లకు, మాదిగ సామాజిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి తన బిడ్డ ఎంపీ టికెట్ కోసం కండువా మార్చి కాంగ్రెస్ లో చేరాడని, నైతిక విలువలు ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ కోసం ఇప్పటివరకు తాను ఒక్కటే కండువాతో పోరాటం చేస్తున్నా అని అన్నారు. ఈ పోరాటంలో కలిసి వచ్చే పార్టీలకు మద్దతు పలికాను కానీ నమ్మిన సిద్ధాంతం కోసం కండువా మార్చలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన తనకు లేదన్నారు. ఎన్నికల్లో మాదిగలకు దక్కాల్సిన స్థానాలు దక్కకుండా అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు కాంగ్రెస్ పార్టీలో టికెట్లు దక్కలేదని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత పదవులు దక్కలేదని అన్నారు. తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వెలమ సామాజిక వర్గానికే పదవులు దక్కాయని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గానికే రేవంత్ పెద్ద పీట వేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో ఏం అన్యాయం జరిగిందని కడియం పార్టీ మారాడని ప్రశ్నించారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న సొసైటీ నాయకులు

ఏఈడబ్ల్యూఎస్ కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా రావుల మొగిలి

అక్షర దర్బార్, మల్హర్ : ఏఈడబ్ల్యూఎస్ కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా రావుల మొగిలి (కేవడా)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. కాగా, తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, జాతీయ సభ్యుడు బండి రాజయ్య, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్, బండి సుధాకర్ కు మొగిలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ,కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఏఎఫ్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏవైయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్, ఏవైయూ జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బిర్రెన్ని అఖిల్ పాల్గొన్నారు.

మడతపల్లి లో దొంగల బీభత్సం.

రెండిళ్లల్లో చోరీ.. నగదు, బంగారం అపహరణ

అక్షర దర్బార్,రేగొండ : మండలంలోని మడతపల్లి గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. రెండు ఇండ్లలో చోరీ చేసి నగదు, బంగారాన్ని అపహరించుకపోయారు. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీరాముల సంతోష్ తన తల్లి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి వెళ్లారు. ఇంటికి తాళం పెట్టి గ్రామ శివారులో ఉన్న కిరాణం షాపులో వారి కుటుంబ సభ్యులు పడుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ.30వేల నగదుతో పాటు అరతులం బంగారాన్ని చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. అదే గ్రామంలో శనివారం కొయ్యడ సంజీవ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లగా బీరువాలో ఉన్న రూ.ఐదువేల నగదుతో పాటు, బంగారు నగలు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై రవికుమార్ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కులను కాలరాస్తోంది..

బీసీ కులగణనకు చట్టం తేవాలి..

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

అక్షర దర్బార్, మల్హర్ : అధికారం కోసం బీసీ వర్గాలను వాడుకుని, వారి హక్కులను కాంగ్రెస్పార్టీ కాలరాస్తోందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. బీసీల ఆరాధ్యదైవం, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. దేశంలో బీసీలు రిజర్వేషన్లు పొందుతున్నారంటే అందుకు బీపీ మండల్ సిఫారసే కారణమన్నారు. కానీ, బీసీలను మరోమారు వాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన పేరుతో కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. చట్టం వస్తే బీసీ వర్గాలకు అన్ని హక్కులు వస్తాయన్న కారణంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం తరహాలోనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అట్టడుగు వర్గాల కోసం మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

హీరో రామ్ చరణ్ కు డాక్టరేట్

అక్షర దర్బార్, చెన్నై : టాలీవుడ్ హీరో రామ్ చరణ్ కు తమిళనాడులోని వేల్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు టీజీ సీతారాం చరణ్ కు గౌరవ డాక్టరేట్ అందించారు. ఆయన డాక్టరేట్ అందుకోవడంపై పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. తెలుగు నటుడికి అరుదైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. వేల్స్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించడంపై పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. 'చలన చిత్ర రంగంలో తనదైన పంథాలో పయనిస్తూ గ్లోబల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న రామ్ చరణ్ కు గౌరవం దక్కడం సంతోషంగా ఉంది. చరణ్ కు ఉన్న ప్రేక్షకాదరణ, అతడు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న సేవలను గుర్తించి వేల్ విశ్వవిద్యాలయం ఈ గౌరవాన్ని ప్రకటించింది. ఈ స్ఫూర్తితో అతడు మరిన్ని విజయవంతమైన చిత్రాల్లో నటించాలని, మరెన్నో పురస్కారాలు, మరింత జనాదరణ పొందాలని ఆకాంక్షిస్తున్నా' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ఘనంగా అనఘాస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కుంభాభిషేకం నిర్వహించిన శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి

పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

పూజలు చేస్తున్న దత్త విజయానంద తీర్థ స్వామి

అక్షర దర్బార్,రేగొండ : మండలంలోని చిన్నకోడెపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆలయంలో అనఘాస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మహోత్సవానికి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి హాజరై కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయంలో అనఘా స్వామి, అనఘా దేవి విగ్రహాలతో పాటు, సచ్చిదానంద గణపతి, హనుమాన్ విగ్రహం, రాజరాజేశ్వరి మాత, కుకుటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వామనరావు, అర్జున్ రావు, ప్రసాద్, బండారి సదానందం, బండారి కుమారస్వామి, సాధు మహేందర్, బొట్ల లక్ష్మీ రాజం, సాదు ధర్మేందర్, బండారి రవీందర్, ఆరె సుధాకర్, సాదు సదానందం పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

అక్షర దర్బార్, మహదేవపూర్ : మహదేవపూర్ మండలం బెంగులూరు గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్చి కల్లాల వద్ద పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరికొంతమంది పరారీలో ఉన్నారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై కె.ప్రసాద్ బృందం శుక్రవారం రాత్రి దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. 4ఫోన్లు, రూ.23,550 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గంజాయి పట్టివేత

అక్షర దర్బార్, కాజీపేట : బైక్ పై గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటన కాజీపేటలో శనివారం జరిగింది. కాజీపేట కృష్ణనగర్ కు చెందిన బాపట్ల జోయిన భరత్ పర్వతగిరి సమీపంలోని పంథిని నుంచి కాజీపేటకు గంజాయి తరలిస్తుండగా కడిపికొండ బ్రిడ్జి వద్ద పోలీసులు పట్టుకున్నారు. కాజీపేటలో గంజాయి అమ్ముతున్నట్లు అంగీకరించాడు. తనిఖీల్లో ఎస్సై నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వాల్య, కానిస్టేబుల్ భాస్కర్, డ్రైవర్ రంజిత్, క్లూస్ టీం ఇన్చార్జ్ సోమలింగం పాల్గొన్నారు. సీఐ సుధాకర్ రెడ్డి అభినందించారు.

శ్రీపాదరావు ఘన నివాళి..

అక్షర దర్బార్, మల్హర్ : అజాత శత్రువు, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ చింతలపల్లి మలహర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో శనివారం కొయ్యూర్ సెంటర్ లో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, బొమ్మ రమేష్ రెడ్డి, ఇప్ప మొండయ్య, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, మాజీ సర్పంచులు రాజు నాయక్, పోటు ప్రభాకర్ రెడ్డి, మమత, ఎంపీటీసీ ప్రకాష్ రావు, నాయకులు బోయిని రాజయ్య, మంత్రి రాజ సమ్మయ్య, లింగయ్య, తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య, కుంట సది, రావుల అంజయ్య,లింగన్నపేట రమేష్, సమ్మిరెడ్డి, మధు, లక్ష్మీ రాజం, మేసం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పోలీస్ టు పొలిటికల్

- పట్టుదలతో అందివస్తున్న విజయాలు
- పుట్టిన స్థలం పొరుగు జిల్లా అయినా వరంగల్ తో పెనవేసుకున్న బంధం
- మొదట క్రీడాకారుడిగా గుర్తింపు... స్నేహానికి ప్రాధాన్యం
- ప్రజలకు సేవ చేయాలనే తపన
- తొలుత ఎస్సైగా పోలీసు శాఖలో అడుగు
- శాంతి భద్రతల నిర్వహణలో సమర్థుడైన అధికారిగా ప్రశంసలు
- ఐపీఎస్ సాధించి పోలీస్ కమిషనర్ గా రిటైర్డ్
- రాజకీయ రంగ ప్రవేశం.. కాంగ్రెస్ లో చేరిక
- అనూహ్య విజయంతో ఆరూరి హ్యాట్రిక్ కు బ్రేక్
- వర్ధన్నపేట గడ్డపై నాలుగోసారి కాంగ్రెస్ జెండా ఎగరవేత
- అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు
- డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంతో తనదైన ముద్ర
- నియోజకవర్గంలో విద్యపై స్పెషల్ ఫోకస్
- మౌలిక వసతులు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
- నేనున్నాను అంటూ ప్రజలకు ధైర్యం.. భరోసా
- యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళిక
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ

పట్టుదలతో సక్సెస్ సాధిస్తున్నారు. పుట్టిన స్థలం పొరుగు జిల్లా అయినా వరంగల్ తో ఆయన బంధం పెనవేసుకుంది. ఇక్కడే చదివారు. వరంగల్ అల్లుడు అయ్యారు. తొలుత మంచి క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. తర్వాత ప్రజలకు సేవ చేసే దిశగా అడుగులు వేశారు. సబ్ ఇన్ స్పెక్టర్ గా పోలీస్ శాఖలో అడుగు పెట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తన కెరీర్ ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సబ్ ఇన్ స్పెక్టర్, ఇన్ స్పెక్టర్, డీఎస్పీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ఇలా పలు స్థాయిల్లో ప్రజలకు తన సేవలను అందించారు. ఆ తర్వాత ఐపీఎస్ సాధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ)గా పనిచేస్తూ గత ఏడాది ఉద్యోగ విరమణ పొందారు. పోలీసు శాఖలో ఏ స్థాయిలో పనిచేసినా శాంతి భద్రతలు నిర్వహణలో తనదైన ముద్ర వేశారు. సక్సెస్ ఆఫీసర్ గా ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ సేవలతో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్నారు. పోలీసు శాఖలో రిటైర్డ్ అయ్యాక ప్రజలకు మరింత నేరుగా తన సేవలను అందించాలనే సంకల్పంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి హస్తం జెండా భుజాన వేసుకున్నారు. ఎస్సైగా పోలీసు శాఖలో తన కెరీర్ ఆరంభించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే రాజకీయ పోరు ప్రారంభించారు. రాజకీయాల్లో ఉద్దండులను ఎందరినో అందించిన వర్ధన్నపేట ఎస్సీ రిజర్వుడు శాసనసభ నియోజకవర్గాన్ని తన వేదికగా ఎంచుకున్నారు. పోటీలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్నారు. తొలి ప్రయత్నంలోనే వర్ధన్నపేట నుంచి విజయ బావుట ఎగరవేశారు. బీఆర్ఎస్ కు కంచుకోటగా మారిన వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను నాలుగోసారి రెపరెపలాడించారు. సుదీర్ఘకాలం నుంచి తమ పార్టీ విజయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ శ్రేణుల కలలను సాకారం చేశారు. ముఖ్యంగా ఇక్కడ వరుసగా రెండుసార్లు గెలిచి మూడోసారి బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన అరూరి రమేష్ హ్యాట్రిక్ ను బ్రేక్ చేశారు. అనూష విజయంతో రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేశారు. పోలీసు శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత రాజకీయాల్లోకి వచ్చి సర్వీసులో తన ప్రత్యేకత చాటుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంతో ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు. నియోజకవర్గంలో విద్యపై స్పెషల్ ఫోకస్ పెట్టి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించే దిశగా ముందుకు సాగుతున్నారు. యువతను ఉపాధి, ఉద్యోగాలు లభించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయనే ప్రస్తుతం వర్ధన్నపేట ఎమ్మెల్యే కార్పన్ (కేఆర్) నాగరాజు. అర్బన్, సెమీ అర్బన్ తో కూడిన వర్ధన్నపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి టార్గెట్ గా పెట్టుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అసెంబ్లీలో గళం విప్పి..

ఓ ఐపీఎస్ అధికారి తెలంగాణలో ఎమ్మెల్యే అయిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. మొట్టమొదటిసారి ఆసెంబ్లీలో అడుగు పెట్టిన ఆయన సమస్యలపై తన గళాన్ని విప్పారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేసిన ఆయన ఉద్యోగస్తులకు వేతనం విషయంలోనూ మాట్లాడారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగస్తులకు సంబంధించిన 317 జీవోపై ఆయన ఆసెంబ్లీలో గొంతు విప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న అధికారుల, ఉద్యోగుల సమస్యలను కూడా అసెంబ్లీలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రస్తావించారు. నాగరాజును తమ గొంతుగా ప్రభుత్వ ఉద్యోగులు భావిస్తున్నారు.

డయల్ యువర్ ఎమ్మెల్యే (8096107107)...

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. దీంతో నియోజకవర్గ ప్రజలు నేరుగా ఎమ్మెల్యేతో ఫోన్ ద్వారా తమ సమస్యలను వివరిస్తున్నారు. ఆ వెంటనే సంబందిత శాఖ అధికారులతో నాగరాజు మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారు. అంతే కాకుండా క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం అయిందో లేదో తెలుసుకుంటున్నారు. బాధితులతో మాట్లాడి సంతృప్తి చెందారో లేదో ఫీడ్ బ్యాక్ తీసుకోవడం ప్రజలకు చెప్పలేని ఆనందాన్ని ఇస్తున్నది. ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలిస్తుంది . లేదు. ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా ఈ డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంలో పాల్గొంటున్నారు.

ప్రజలతో మమేకం

పోలీస్ అధికారిగా ఉన్నప్పుడు కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా కూడా ప్రజలతో మమేకం కావడమే ఆయన విజయ రహస్యం. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటారు. ఎవరు తన వద్దకు ఏ సమస్య తీసుకువచ్చినా తన సమస్యగా భావించి నిర్ణయం తీసుకుని ఓపిగ్గా ముందుకు సాగుతుంటారు. ప్రతి పనిని చిత్తశుద్ధి, నిబద్ధతతో చేయడం ఆయన ప్రత్యేకం. ఆయనను ఒకసారి కలిస్తే జీవితంలో మళ్లీ ఆ వ్యక్తి మరిచిపోరు. ప్రజల నుంచే ఫీడ్ బ్యాక్ తీసుకుని తగిన చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రతి పని ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతారు.

క్రీడలను ప్రోత్సహిస్తూ..

శారీరకంగా, మానసికంగా ధృడంగా చేసేవి ఆటలు. అలాంటి క్రీడల పట్ల ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపించడం విశేషం. ఆయన గెలిచిన కొద్దిరోజుల నుంచే నియోజకవర్గంలో స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం ప్రయత్నాలను మొదలుపెట్టారు.

తొలి ప్రయత్నంలోనే చట్టసభలోకి..

ఐపీఎస్ అధికారిగా పదవి విరమణ పొందాక రాజకీయాల్లోకి వచ్చిన కేఆర్ నాగరాజు తొలి ప్రయత్నంలోనే సక్సెస్ అయ్యారు. తన సర్వీసును గుర్తించి తన పదవి కాలాన్ని పొడగిస్తామని ప్రభుత్వం చెప్పినా ఆయన వినలేదు. రిటైర్డ్ అయ్యాక కాంగ్రెస్ పార్టీలో చేరి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిత్వం సాధించారు. ఎంతో మంది సీనియర్ నేతలు ఈ టికెట్ కోసం పోటీ పడినా కాంగ్రెస్ అదిష్టానం బలమైన అభ్యర్థిగా ఈయనకు టికెట్ ఇచ్చింది. ఆయన ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్. రమేష్ అప్పటికే 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు గెలిచి హ్యాట్రిక్ కోసం 2023 ఎన్నికల బరిలో నిలిచారు. 2018 ఎన్నికల్లో ఆరూరి రమేష్ భారీ మెజార్టీతో గెలిచారు. రాష్ట్రంలో హరీష్ రావు తర్వాత అత్యంత అధిక మెజారిటీ సాధించిన రెండో వ్యక్తిగా గుర్తింపు సాధించారు. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో రమేష్ లాంటి బలమైన ప్రత్యర్థిని ఢీకొన్నారు. తనదైన శైలిలో ప్రచారం చేసి అరూరిపై తొలి ప్రయత్నం లోనే గెలుపొందడం ద్వారా నాగరాజు చట్టసభలో అడుగుపెట్టారు. ప్రజల మనిషిగా ఆయన తక్కువ కాలంలోనే గుర్తింపు పొంది అనూహ్య విజయం సాధించారు. బరిలో నిలిచిన మొదటిసారే గెలుపొంది అందరి దృష్టి తనవైపు మరల్చుకున్నారు. 1,06,696 ఓట్లు (48.77శాతం) సాధించారు. 19,458 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వర్ధన్నపేట నియోజకవర్గం1952లో ఆవిర్భవించగా ఇప్పటివరకు జరిగిన 16 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ తన విజయంతో నాగరాజు నాల్గోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.

స్కూళ్లలో మౌలిక వసతులపై...

ఏ గ్రామానికి పర్యటకు వెళ్లినా సరే కచ్చితంగా ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే నాగరాజు సందర్శిస్తున్నారు. స్కూళ్లలో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా బాలికల టాయిలెట్స్ విషయంలో నిర్లక్ష్యాన్ని సహించడం లేదు. పాఠశాలలో మౌలిక వసతులు, తాగునీటిపై ప్రత్యేకంగా నజర్ వేశారు. బర్త్ డే, ఇతర వేడుకల సందర్భంగా తనకు బొకేలు ఇవ్వడానికి బదులు స్కూల్ పిల్లలకు పెన్నులు, బుక్స్ అందజేయాలని తన పార్టీ కార్యకర్తలు, అభిమానులకు చెప్తున్నారు.

యువతకు ఉపాధికి..

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గ ప్రజల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. త్వరలో యువత కోసం క్రీడా క్లబ్బులు ఏర్పాటు చేసే దిశగా ఎమ్మెల్యే నాగరాజు ప్లాన్ చేస్తున్నారు.

పోలీస్ అధికారిగా సుపరిచితులు...

పోలీసు శాఖలో 1989 బ్యాచ్ ఎస్ఐగా అడుగు పెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎస్సై నుంచి డీసీపీ వరకు పని చేశారు. మొగుళ్లపల్లి, పరకాల, ములుగుతో పాటు వరంగల్ మహానగరంలోని వివిధ పోలీసు స్టేషన్లు, సర్కిల్స్, సబ్ డివిజన్లలో నాగరాజు వివిధ స్థాయిల్లో పనిచేశారు. శాంతిభద్రతల నిర్వహణలో సమర్థుడైన అధికారిగా గుర్తింపు పొందారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ప్రభుత్వం నుంచి పలు సందర్భాల్లో ప్రశంసలు అందుకున్నారు. ఆయన స్నేహానికి ప్రాధాన్యం ఇస్తారు. నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారికి సర్వీస్ చేయాలని కోరుకుంటారు.

సార్ అనకండి.. అన్నా అని పిలవండి..

వర్ధన్నపేట నియోజకవర్గం వరంగల్ నగరం చుట్టూ ఉంది. కొంత భాగం గ్రామీణ వాతావరణం ఉండగా, మరికొంత భాగం నగర పరిధిలో ఉంది. అటు గ్రామీణ పరిస్థితులకు అనుగుణంగా మలుచుకోవడంతో పాటు ఇటు నగర వాసులకు తగ్గట్టు వ్యవహరిస్తూ తనదైన ముద్ర వేసుకుంటున్నారు ఎమ్మెల్యే నాగరాజు. తన వద్దకు వచ్చే వారు చాలా మంది బ్యూరోక్రాట్ గా భావిస్తూ సార్ అని పిలుస్తున్నారు. అలాంటి వారందరికి సార్ అని పిలవద్దు.. అన్నా అని పిలవమని చెపుతూ తన వ్యక్తిత్వాన్ని చాటిచెబుతున్నారు. అన్నా అనే పిలుపులో ఆప్యాయత, అనురాగం ఉంటుంది ఆయన అభిప్రాయం.

డిగ్రీ పూర్తి కాగానే ఎస్సైగా..

1963 ఏప్రిల్ 4న కర్పన్ రాజ్యలక్ష్మి దంపతులకు కేఆర్.నాగరాజు జన్మించారు. పొరుగున ఉన్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ఆయన స్వగ్రామం. ప్రస్తుతం హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. 1988లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బీఏ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత 1989లో పోలీస్ శాఖలో ఎస్సై పోస్టుకు ఎన్నికై అంచెలంచెలుగా ఎదిగి ఐపీఎస్ సాధించారు. 2023లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందారు. ఎస్సై స్థాయి వ్యక్తి ఐపీఎస్ సాధించి సీపీ వరకు పనిచేసిన ఒకరిగా నాగరాజు రికార్డు సృష్టించారు. పొరుగు జిల్లాలో జన్మించినా వరంగల్ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేయడంతో ఇక్కడి ప్రజలతో అనుబంధం పెనవేసుకుంది.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు..

- ధాన్యం కొనుగోళ్లపై జనగామ అదనపు కలెక్టర్ సమీక్ష
- సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలని ఆదేశాలు

అక్షర దర్బార్, జనగామ: ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ హెచ్చరించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. రైస్ మిల్లర్లు సకాలంలో సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ సైలెన్సర్ ను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

సైలెన్సర్లు మారిస్తే కేసులే..

- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ
- నగరంలో ప్రత్యేక తనిఖీలు

అక్షర దర్బార్, హనుమకొండ: ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లకు ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మెకానిక్ పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నగరంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25కుపైగా ద్విచక్రవాహనాలను గుర్తించి వాహనదారులకు భారీ మొత్తంలో జరిమానాలు విధించారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మారిస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్సైలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ, ఆర్ఎస్సైలు పూర్ణచందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, నాగరాజు, రమేష్, మనోజ్, వేణుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి కోసమే రాజకీయం చేస్తా..

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హర్ : మంచి పనుల కోసమే రాజకీయం చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తన తండ్రి మృతి చెందిన నాటి నుంచి 25ఏళ్లుగా మా కుటుంబానికి అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్ ను కాదు, రాజకీయ నాయకుడినని తప్పకుండా రాజకీయాలు చేస్తానని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి నాతో పాటు సహచర మంత్రులంతా కృషి చేస్తున్నామని తెలిపారు. భగవంతుడి ఆశీర్వాదాలతో రానున్న ఐదేళ్లలో పత్తిపాక రిజర్వాయర్ ను కడతామని తెలిపారు. మంథని సరస్వతి కేంద్రం. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

మంత్రిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నాలుగు వాహనాల స్వాధీనం

అక్షర దర్బార్, వరంగల్ : ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను వరంగల్ సీసీఎస్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.3 లక్షల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ శనివారం వివరాలు వెల్లడించారు. హనుమకొండకు చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగులో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, మామునూరు పీఎస్ పరిధిలో ఒక చోరీ చేశాడు. ఈ క్రమంలో శనివారం సీసీఎస్, మట్టెవాడ పోలీసులు వరంగల్ పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ పై అనుమానస్పదంగా వస్తున్న నిందితుడిని పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. దీంతో పోలీసులు నిందితుడి ఇంటి వద్ద ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్, మట్టెవాడ ఇన్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సీసీఎస్ ఎస్సై సంపత్, ఐడీ అసిస్టెంట్ సల్మాన్ పాషా, సీసీఎస్ హెడ్ కానిస్టేబుళ్లు మున్నా, వేణుగోపాల్, రవి, కానిస్టేబుళ్లు రాములు, చంద్రశేఖర్ ను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

నిందితుడి ఇంటివద్ద వాహనాలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

సమావేశంలో మాట్లాడుతున్న చిట్యాల తిరుపతిరెడ్డి

పెద్ది.. చిల్లర రాజకీయాలు మానుకో..

కాంగ్రెస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి

అక్షర దర్బార్, నల్లబెల్లి : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకుని హుందాగా వ్యవహరించాలని నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి హితవు పలికారు. శనివారం నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓటమి తర్వాత మతిభ్రమించి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు చౌకబారు రాజకీయాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి, శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం, సురేష్, మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమురరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బౌసింగ్, కార్యదర్శి జెట్టి రాముర్తి, మాజీ సర్పంచ్ ఎరుకల రవీందర్, బత్తిని మల్లయ్య, వద్దూరి రమేష్, పోగుల కుమారస్వామి, కృష్ణ, ఇమ్మడి కుమారస్వామి, మధు, కొలిపాక రఘుపతి, వైనాల పవన్, నల్లగొండ సుధాకర్, గండు మహేందర్, అంగోత్ రఘు, బొట్ల కుమారస్వామి, సారయ్య, మొగిలి పాల్గొన్నారు.

పైపు లైన్ పనులను త్వరగా పూర్తి చేయండి

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- పైపులైన్ పనుల క్షేత్ర స్థాయి పరిశీలన

అక్షర దర్బార్, వరంగల్: పైపులైను ఏర్పాటు పనులను త్వరగా పూర్తిచేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలోని 30, 31 వ డివిజన్ పరిధిలో గల బాలసముద్రం, శాయంపేటతో పాటు 53, 54 డివిజన్ ల పరిధిలోని కరీంనగర్ మెయిన్ రోడ్డు, గోపాల్ పూర్ జంక్షన్ పాతర్ల వీధి, కాజీపేట ప్రాంతంలోని మడికొండ మెయిన్ రోడ్డు, సోమిడి ఏరియాల్లో కొనసాగుతున్న పైపులైను నిర్మాణ పనులను ఆమె శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. శాయంపేట ప్రాంతంలో మూడు రోజుల్లోగా పైప్ లైన్ ఏర్పాటు పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈలు సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్ ఏఈలు హరి కుమార్ విజయలక్ష్మి మేనక వెంకటేశ్వర్లు, రామన్న, వర్క్ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

- పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి దుద్దిళ్ల
- పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

అక్షర దర్బార్, మల్హర్ : రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్ట ణంలోని శివ కిరణ్ గార్డెన్ లో మంథని నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకట స్వామి, గడ్డం వినోద్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజ రయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువత అండగా నిలబడి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాబోయే నెల రోజులపాటు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచే యాలని చెప్పారు. వీధి కుక్కల మాదిరిగా కొందరు మొరుగుతున్నారని వారిని పట్టించుకోవొద్దన్నారు. మంథని అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, దివంగత శ్రీపాదరావు ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అనంతరం దివంగత మా జీ స్పీకర్ శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అభివాదం చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

అక్షర దర్బార్,రేగొండ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం మండలంలోని భాగిర్థిపేట ఎక్స్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీ కొట్టిన ఘటనలో మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా బాంబ్రాఘాట్ మండలం శోభ నగర్ చెందిన లాల్స వాలే తిలామి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మృతుడు ఇటీవలే సెంట్రింగ్ పని నిమిత్తం వరంగల్ వచ్చినట్లు బంధువులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈనెలలోనే ఇంటర్ ఫలితాలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష పేపర్లు దిద్దడం మార్చి 10న ప్రారంభించి ఏప్రిల్ 10న పూర్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్అమల్లో ఉన్న కారణంగా ఈసీ అనుమతి తీసుకొని ఫలితాలను వెల్ల డించడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఇంటర్ఫస్టియర్, సెంకండియర్రిజల్ట్స ప్రకటించే అవకాశం ఉంది. అన్ని పరిస్థితులు అను కూలిస్తే ఈ నెల 20న ఫలితాలు వెలువడనున్నాయి. లేదంటే ఒకట్రెండు రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, టేకుమట్ల: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటి వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శనివారం టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండల కేంద్రాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశా లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎ స్సాఆర్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ విధానాలపై మండిపడ్డారు. అరాచక పాలన సాగించిన పార్టీలను నేతల తీరుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉండి సేవలందిస్తానని హామీ ఇచ్చారు. అతి విశ్వాసానికి పోకుండా గతంలో కంటే అధిక మెజార్టీ సాధించాలని తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా 6 గ్యారంటీల్లో ఇప్పటికే అయిదింటిని అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ ను తనిఖీ చేసిన ఎస్పీ

అక్షర దర్బార్, టేకుమట్ల: భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, కేసుల పురోగతి పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, సంఘ విద్రోహ శక్తులపై నిఘా ఉంచాలని, తరుచుగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించా రు. పోలీసుల ఆదేశాలు ధిక్కరిస్తే కేసులు నమోదు చేస్తామని, తీరు మార్చుకోకుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చ రించారు. మానేరు వాగులో అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని ఎస్సై ప్రసాద్ కి సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ సంపత్ రావు, సీఐ మల్లేశ్, ఎస్సై ప్రసాద్ ఉన్నారు.

నగరంలో దోపిడీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : నగరంలో దోపిడీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. మహబూబా బాద్ జిల్లా కొత్తగూడ మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన బోయిని కొమురమ్మ అత్తమ్మ సమ్మక్క ఆరోగ్యం బాగాలేకపోవ డంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఫిబ్రవరి 24న చేర్పించారు. ఈ క్రమంలో 25న గుర్తుతెలియని మహిళ బురఖా ధరించి కొమురమ్మ వద్దకు వెళ్లి మీ అత్తకు మందులు ఇప్పిస్తానని, హస్పిటల్ లో అడ్మిట్ అయిన వారికి లోన్ ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి తన వెంట తీసుకెళ్లింది. గోపాలస్వామి గుడి సమీపంలోకి తీసుకెళ్లింది. అప్పటికే అక్కడ ఓ వ్యక్తి ఉన్నాడు. వీరిద్దరు కలిసి కొమురమ్మను చంపుతామని బెదిరించి ఆమె వద్ద ఉన్న అరతులం బంగారు కమ్మలు, అరతులం పుస్తెలు, రూ.వేయి నగదు దోచుకెళ్లారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమ్మక్క మార్చి 18న మృతిచెందారు. అత్త మృతిచెం దిన బాధతో ఉన్న ఆమె తేరుకుని ఆలస్యంగా శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణ చేపట్టామని సీఐ గోపి తెలిపారు.

ఉద్యోగం పేరిట నయా మోసం..

- రూ.4,80 లక్షల నగదు రికవరీ చేసిన పోలీసులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల బస్టాండ్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అరికెళ్ల కార్తీక్, పెరిక చరణ్ అనుమానాస్ప దంగా కనిపించగా వారిని పట్టుకుని విచారించగా సులువుగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో డబ్ల్యూ డీసీసీబీ బ్యాంకులో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి డబ్బులు వసూలు చేసి తప్పించు కుని తిరుగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్ పోస్టులని, అటెండర్ పోస్టులు ఉన్నాయని చెప్పి తన బంధువైన మారేపల్లి మనోజ్ వద్ద రూ.1.85లక్షలు, బీరెల్లి శ్రీకాంత్ వద్ద రూ.2.40లక్షలు, బొచ్చు శ్రీకాంత్ వద్ద రూ.80 వేలు, బొచ్చు అఖిల్ వద్ద రూ.3.16లక్షలు మొత్తం రూ.8.16లక్షలు వసూలు చేసి వారి ఒరిజినల్ సర్టి ఫికెట్లు తీసుకొని తప్పించుకుని తిరగడంతో శనివారం పరకాల బస్టాండ్ లో అనుమానాస్ప దంగా కనపడటం పోలీసులు పట్టుకొని దర్యాప్తు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు ఉన్నతాధికారులు

చేశారు. వారి వద్ద నుంచి రెండు లాప్ టాపులు, ఒక సెల్ ఫోన్, ఒరిజినల్ మెమోస్, నకిలీ ఆర్డర్ కాపీలు, అపాయింట్ మెంట్ లెటర్స్, రూ.4.80 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవిరాజు, ఎస్ఐ రమేష్, కాని స్టేబుల్ డి నాగరాజు, భాస్కర్, డి దేవేందర్, ఎస్ బాబు, హోంగార్డ్ రవీందర్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని అభినందించినారు.